RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM



శోభాయమానంగా జగన్నాథ రథయాత్ర

వివరాలు 3 లో

## విలేకరులు కావలెను

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :233 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 19 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



## 'మిషన్ ఆగమన్' ప్రయోగం

# విజయవంతం

### స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ 'విక్రమ్-1'

### షార్‌లో ప్రయోగ కార్యక్రమాన్ని కుమారుడు దేవాన్ష్ తో కలిసి వీక్షించిన మంత్రి నారా లోకేష్

**శ్రీహరికోట, సింధూరదర్శిని:** 'మిషన్ ఆగమన్' ద్వారా భారత అంతరిక్ష రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ప్రైవేటు సంస్థ అయిన ప్రముఖ స్పేస్ టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1'ను శనివారం ఉదయం 11.30 గం.లకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని(షార్) ఒకటో ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి పంపారు. మిషన్ ఆగమన్ పేరిట చేపట్టిన తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ప్రయోగ కార్యక్రమాన్ని షార్‌లోని ఇస్రో లాంచ్ వ్యూ గ్యాలరీ నుంచి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ తో కలిసి వీక్షించారు. మిగతా 2లో...





# కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ

మీ ఊరిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మీదే

ప్రజా ప్రభుత్వానికి పేదల పక్షాన ఆలోచించే మనసు ఉంది

2024లో రాజకీయ చెత్తను ప్రజలే శుభ్రం చేశారు

బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగారు

భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో అసభ్య పోస్టులు సహించేది లేదు

గుడివాడ స్వచ్ఛాంధ్ర-- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రూ.15,274 కోట్లతో పట్టణాభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

**గుడివాడ, సింధూరదర్శిని:** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు అన్నారు. ఇంటి నుంచే చెత్త రాకుండా నెట్ జీరో విధానాన్ని అలవాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. కార్బన్ న్యూట్రల్ జీవన విధానం అవలంబించాలని, ఇంటిపై పడే వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణాజిల్లా గుడివాడలో నిర్వహించిన 18వ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 120 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో రూ.15,274 కోట్ల విలువైన ప్రజారోగ్య, మున్సిపల్ ఇంజినీరింగ్ పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సమీపంలో ఆన్‌లైన్ వర్క్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించారు. మెప్మా మహిళా సంఘాలు తయారు చేసి ప్రదర్శించిన ఉత్పత్తులను తిలకించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురంలో మిగతా 2లో...

## పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితమైన వేదిక

### పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



న్యూఢిల్లీ/అమరావతి: భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ -- సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ాాణూ× సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. మిగతా 2లో...

## ఏపీలో విషాదం..

గోదావరిలో చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి

పోలవరం ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెంలో విషాదం

గోదావరి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయిన గిరిజనులు

గల్లంతైన వారికోసం విస్తృత గాలింపు

అమరావతి, సింధూరదర్శిని: ఆంధ్రప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని గొల్ల గూడెం సమీపంలో గోదావరి నదిలో ఐదుగురు గిరిజనులు గల్లంత య్యారు. వారిలో ముగ్గురు మహిళ లు, ఇద్దరు పురుషులు ఉన్నారు. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్థానిక మిగతా 2లో...



## ఏపీలో రానున్న 5 రోజులు వర్షాలు..

పలు జిల్లాలకు హెచ్చరిక - ఏపీకి వర్ష సూచన

కోస్తా తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు

ఆదివారం పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు

సముద్రం అలజడిగా ఉంటుందని మత్స్యకారులకు హెచ్చరిక

**అమరావతి, సింధూరదర్శిని:** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఐదు రోజుల పాటు వాతావరణం మేఘావృతమై ఉంటుందని, పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మిగతా 2లో...



## కేసీఆర్ కుటుంబీకులు నిజాం రాజును మించిన ధనవంతులుగా మారారు: రేవంత్ రెడ్డి

ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతివనానికి భూమిపూజ

అందెశ్రీ ఒక ఆత్మబంధువు అని కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

ఏడాదిలోనే 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడి

తాను సీఎంగా ఉండగా బీఆర్ఎస్ అధికారంలోకి రాదని స్పష్టం

**హైదరాబాద్, సింధూరదర్శిని:** కేసీఆర్ కుటుంబం వందలాది ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుందని, వారు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎదిగారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మిగతా 2లో...



# ‘మిషన్ ఆగమన్’ ప్రయోగం విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ‘విక్రమ్–1’



దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా ఆర్బిటాల్ విక్రమ్–1ను అభివృద్ధి చేశారు. స్కైరూట్ అభివృద్ధి చేసిన ప్రొపల్షన్ సిస్టమ్స్, త్రీడీ ప్రింటెడ్ ఇంజన్లు, ఘన ఇంధన రాకెట్ బూస్టర్లు అమర్చారు. సుమారు 350 కిలోల బరువున్న నాలుగు చిన్న ఉపగ్రహాలను 450 కి.మీల ఎత్తులోని భూ నిమ్న కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా విక్రమ్–1ను డిజైన్ చేశారు. విక్రమ్–1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమాన్ స్ట్రేషన్ పేలోడ్లతో పాటు స్కైరూట్ కు చెందిన ‘స్కోప్’ ఉపగ్రహాలను రోదసిలోకి తీసుకెళ్లారు. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ కు చెందిన కాస్మిక్ బ్లూమ్ అనే కళాకృతిని, మరో మైక్రో–ఆర్ట్ పీస్ ను పంపారు. అంతరిక్ష ప్రయోగాల్లో ఖర్చును తగ్గించడంతో పాటు ఉపగ్రహాలను వేగంగా కక్ష్యలోకి చేర్చేందుకు వీలుగా విక్రమ్–1 రాకెట్ ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో స్కైరూట్ ఏరోస్పేస్ కో–ఫౌండర్, సీఈవో పవన్ కుమార్ చందన, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ కే.నారాయణ పాల్గొన్నారు.

**‘భారత్‌ను గర్వపడేలా చేశారు’...**

**విక్రమ్–1 విజయంపై స్కైరూట్‌కు ఫోన్‌లో మోదీ ప్రశంస**



భారత తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్–1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందానికి ఫోన్ చేసి అభినందించారు. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో సంబరాలు జరుగు తున్న సమయంలో వచ్చిన ఈ కాల్‌లో యువ శాస్త్రవేత్తల కృషిని ప్రధాని ప్రశంసించారు. స్కైరూట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్‌తో మాట్లాడిన మోదీ.. “మీరు భారత్‌ను గర్వపడేలా చేశారు. భారత ఆశయాలను అంతరిక్షంలో నిలబెట్టారు. యువత కలలకు బలమైన పునాది వేశారు” అని అన్నారు. భారత యువతపై తనకున్న నమ్మకాన్ని ఈ బృందం నిజం చేసిందని కొనియాడారు.

# ఏపీలో రానున్న 5 రోజులు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

(ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆదివారం (జులై 19) పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, పోలవరం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కడప జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడతాయని పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు, బలమైన గాలులు వీచే సమయంలో చెట్ల కింద, పెద్ద హోర్డింగుల సమీపంలో నిలబడటం సురక్షితం కాదని హెచ్చరించారు. సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉన్నందున, చిన్న బోట్లు ఉపయోగించే మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, జాగ్రత్తగా ఉండాలని కోరారు.

# కేసీఆర్ కుటుంబీకులు నిజాం రాజును మించిన ధనవంతులుగా మారారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత అందెశ్రీ గౌరవార్థం ఘట్‌కేసర్‌లో నిర్మించనున్న ‘అందెశ్రీ స్మృతివనం’ పనులకు ముఖ్యమంత్రి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “దొరల గడీల ముందు తలవంచను” అని చాటిచెప్పిన ధైర్యశాలి అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజల కవిగా, గాయకుడిగా అందెశ్రీ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను తన ‘ఆత్మబంధువు’గా అభివర్ణించారు. గత పాలకులు ఆయన వంటి గొప్ప కళాకారులను విస్మరించారని మండిపడ్డారు. ఇదే క్రమంలో, కల్వకుంట్ల కుటుంబంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఏళ్ల తరబడి గ్రూప్–1 వంటి పరీక్షలు కూడా నిర్వహించలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకు భిన్నంగా, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అభ్యర్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే నియామక పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

ఫామ్‌హౌస్‌ల నిర్మాణం కోసం కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుందని, మళ్లీ ఎవరైనా అటువంటి ప్రయత్నం చేస్తే ఎదిరించడానికి అందెశ్రీ పాట రూపంలో పుడతాడని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందెశ్రీని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రజాకవి గద్దర్‌ను సైతం ప్రజాభవన్ గేటు వద్ద ఎర్రటి ఎండలో నిలబెట్టి అవమానించారని మండిపడ్డారు. వారిద్దరిని అవమానించినప్పుడే దొరల పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.






# కాలుష్య రహిత రాష్ట్రంగా ఏపీ

(మొదటిపేజీ తరువాయి)

వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు ప్రారంభించారు. ఉయ్యూరు, కుప్పం, నిడదవోలు, బాపిరాజు, మదనపల్లి, విజయనగరం, మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్, గ్రేటర్ విశాఖ, నెల్లూరు కార్పొరేషన్లకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ అవార్డులు అందించిన సీఎం...ఆపరేషన్ క్లీన్ స్వీప్‌పై కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు.

**స్వచ్ఛ రాజకీయ లక్ష్యంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపన**

రాష్ట్రంలో ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నానని, ఈసారి 18వ కార్యక్రమాన్ని గుడివాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గుడివాడ దివంగత ఎన్టీఆర్ తొలిసారి ప్రజా క్షేత్రంలో నిలబడిన ప్రాంతమని గుర్తు చేశారు. స్వచ్ఛ మైన రాజకీయాలు, స్వచ్ఛమైన ప్రజాప్రతినిధులు, స్వాభి మానం అనే లక్ష్యాలతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని చెప్పారు. గతంలో స్వార్థ రాజకీయాలే ఉన్న పరిస్థితిని మార్చి అభివృద్ధి, సంక్షేమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టే లక్ష్యంగా పాలన అందిస్తోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా శాంతి భద్రతలు, సంక్షేమం, ఆదాయ వృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**పరిశుభ్రమంటే ప్రజారోగ్యం మెరుగుపడటం**

‘పరిశుభ్రత అంటే కేవలం రోడ్లు ఊడ్చడం మాత్రమే కాదని, పర్యావరణం, ప్రజారోగ్యం మెరుగు పడటమే అసలు లక్ష్యం. గత పాలనలో చెత్తతో నిండిపోయిన ప్రాంతాలను ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ జన్మస్థలాన్ని చెత్త రహితంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తున్నా. ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛత లక్ష్యం సాధ్యం. పచ్చదనం, పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం పూర్తి అవుతుంది. తెలుగు జాతి భవిష్యత్తును రక్షించే బాధ్యత తాను తీసుకున్నానని, పూర్తి పారదర్శకంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించబోం. ప్రజా రాజధాని అమరావతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. గతంలో జన్మభూమి కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు స్పందించిన స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి ద్వారా సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్య వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం’ అని సీఎం అన్నారు.

**అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దతాం**

ఇంటింటికీ చెత్త సేకరణ కోసం 126 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించామని, త్వరలో మరో 1104 ఇ–ఆటోలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.528 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో 8 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాల వర్గీకరణ ప్రారంభించాలని ప్రజలను కోరిన సీఎం, స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల సేకరణ చేస్తూ రూ.16కోట్ల విలువైన నిత్యావసర సరుకులు అంది ంచామని తెలిపారు. గత పాలకులు రోడ్లపై పేరుకు పోయేలా వదిలేసిన చెత్త కారణంగా భూగర్భజలాలు కలుషితమయ్యాయని, వారు వదిలేసిన 140 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రాన్ని చెత్త రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ పథం, ఆపరేషన్ క్లీన్ స్వీప్ వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.

**పట్టి సీమను అడ్డుకునేందుకు ప్రయత్నించారు**

‘12 ఏళ్ల క్రితం కృష్ణా డెల్టాకు నీటి ప్రవాహాలు తగ్గిపోవడంతో దేశానికి అన్నపూర్ణగా పేరొందిన ఈ ప్రాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. అందుకే 12 నెలల్లో పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించాం. ఈసారి 48 శాతం వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి నీరు రాకున్నా పట్టిసీమ ద్వారా డెల్టాకు నీరు అందిస్తున్నాం. ఇప్పటివరకు 450 టీఎంసీల నీటిని తరలించి దాదాపు రూ.50 వేల కోట్ల సంపదను సృష్టించాము. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చాలామంది ప్రయత్నించినా వెనక్కి తగ్గలేదు. పోలవరం పూర్తయిన తర్వాత గ్రావిటీ ద్వారా డెల్టాకు నీరు అందిస్తాం. వంశధార నుంచి పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం’ అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అక్వా, వ్యవసాయ రంగాలకు పూర్తి మద్దతు**

నీరు లేకుంటే అక్వా పరిశ్రమ ఉండదని, ప్రస్తుతం రొయ్యల ధరలు, మేత ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఇప్పటికే కేంద్రంతో చర్చించామని సీఎం అన్నారు. ఈ ప్రాంత అక్వా పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడతామని, రూ.1.50యూనిట్ చొప్పున విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణతోనే దిగుబడి, నాణ్యత పెరుగుతుందని, ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు కఠినమవుతున్న నేపథ్యంలో ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఏటా రూ.20 వేల వరకు జమ అవుతున్నాయని, పొగాకు రైతులను కూడా ఆదుకునేం దుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఈ నెల 22 నుంచి తల్లికి వందనం**

ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 తేదీల మధ్య “తల్లికి వందనం” పథకం కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా పేదల పక్షాన నిలిచే మనసుంది అని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పనిచేసే వారికి కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. తల్లికి వందనం కింద 67,47,197 మంది విద్యార్థులకు సంబంధించి రూ.10,122 కోట్లను తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు.

**తప్పు ఎవరు చేసినా వదిలిపెట్టం**

గత పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేదని సీఎం విమర్శిం చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు రాజకీయ చెత్తను శు భ్రం చేశారని, బూతులు తిట్టిన వారి నోళ్లను ఓట్లతో కడిగేశారని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో క్రిమినల్ ధోరణులు కొనసాగుతున్నాయని, కుట్రలు, కుతంత్రాలు, సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై చేసిన పోస్టులను ప్రశ్నిస్తే భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సమర్థించుకోవడం సరికాదన్నారు. ప్రజల జీవితాలకు ఆటంకం కలిగించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. శ్రీకాకుళంలో గొర్రెల కాపరిని బైక్‌తో ఢీకొట్టి చంపిన ఘటనలో బాధిత కుటుంబాన్ని ఆదుకోకుండా సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నాలు జరిగాయని విమర్శించారు. గుంటూరులో ఇద్దరి మధ్య జరిగిన తగాదాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఒక మహిళ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించిన ఘటనపై వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి, అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులను కూడా బదిలీ చేసినట్టు తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదని, తప్పు చేసిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వారైనా ప్రభుత్వం ఒకే విధంగా వ్యవహరి స్తుందని, తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితమైన వేదిక

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌ల దూరదృష్టితో కూడిన నాయ కత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిం చామని, పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టు బడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీర ప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారస త్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరు పతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.


**టూర్ ఆపరేటర్లే అసలైన సారథులు:మంత్రి దుర్గేష్**

“ప్రభుత్వాలు మౌలిక వసతులను కల్పిస్తాయి కానీ టూర్ ఆపరేటర్లు మాత్రమే పర్యాటక ప్రదేశాలను సందర్శకుల కు చేరువ చేసి అద్భుతమైన ప్రయాణ అనుభూతులుగా మారుస్తారు” అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13, 14 తేదీల్లో జరిగిన ‘ఆంధ్రప్రదేశ్ ADTOI నేషనల్ ట్రావెల్ మార్ట్’ విజయవంతం కావడాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆ భాగస్వామ్యాన్ని వాస్తవ బుకింగ్‌లు, నూతన ప్యాకేజీలుగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.పర్యాటక వృద్ధి కేవలం పర్యాటకుల సంఖ్య పెంచడానికే పరిమితం కాకూడదని, స్థానిక గైడ్‌లు, రవాణాదారులు, హోమ్‌స్టే నిర్వాహకులు, చేనేత కార్మికులు మరియు మహిళా ఉపాధి గ్రూపులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని స్పష్టం చేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూనే స్థానిక సంస్కృతిని పెంపొందించడమే తమ ప్రభుత్వ విధానమ న్నారు. ఈ సందర్భంగా ADTOI సంస్థకు మంత్రి దుర్గేష్ 7 కార్యాచరణ అంశాలు ప్రతిపాదించారు. ప్రతి ప్రధాన ~ాణుూ× చాప్టర్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కనీసం రెండు ప్రత్యేక పర్యాటక సర్క్యూట్‌లను ప్రమోట్ చేయాలని కోరారు. విభిన్న వర్గాల పర్యాటకుల కోసం ఉమ్మడిగా 3,5,7 రోజుల ప్యాకేజీలను రూపొందించాలని తెలిపారు. టూర్ ఆపరేటర్ల కోసం త్వరలోనే ప్రత్యేక ఫామిలియరైజేషన్ టూర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక సేవల మెరుగుదలకు క్రమబద్ధమైన ఫీడ్‌బ్యాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. టూర్ ఆపరేటర్ల డిజిటల్ నెట్‌వర్క్, క్యాటలాగ్‌లలో ఏపీ పర్యాటకానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రముఖ పండుగలు, సంస్కృతుల ఆధారంగా సంయుక్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. స్థానిక పర్యాటక సేవా నిర్వాహకులకు సామర్థ్యం పెంపొందించేలా అవసరమైన శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. “ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ఇప్పుడు సరికొత్త అవకాశాలతో, అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో పర్యాటకులను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న చాప్టర్ ఛైర్మన్లు అందరూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి. రాష్ట్రాన్ని సందర్శించండి, సరికొత్త ప్యాకేజీలను రూపొందించండి, ప్రమోట్ చేయండి. మీకు ప్రభుత్వ పక్షాన పూర్తి సహకారం, రాయితీలు అందిస్తాం” అని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.వాణిజ్యపరంగా లాభదాయకమైనవిగా, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడేవిగా, సంస్కృతిని పెంపొందించేవిగా మరియు స్థానిక సమాజానికి మేలు చేసేవిగా ఉండే అద్భుతమైన ప్రయాణ అనుభూతులను మనం ఉమ్మడిగా సృష్టిద్దామన్నారు.అందరం కలిసి దేశీయ పర్యాటక రంగాన్ని బలోపేతం చేద్దాం, స్థానిక వర్గాలకు ఆర్థిక సాధికారత కల్పిద్దాం. తద్వారా జాతీయ సంకల్పమైన “స్వదేశీ పర్యటన్ –సశక్త్–భారత్” సాకారంలో మన వంతు భాగస్వామ్యం అందిద్దామని మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ADTOI జాతీయ అధ్యక్షుడు వేద్ ఖన్నా, సంస్థ ముఖ్య ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల చాప్టర్ల ఛైర్మన్లు, పర్యాటక, హోటల్ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీలో విషాదం..

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానిక మత్స్యకారులు, ఈతగాళ్ల సహాయంతో గోదావరి నదిలో గల్లంతైన వారి కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. తీవ్ర గాలింపు అనంతరం వారి మృతదేహాలను వెలికి తీశారు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... నిత్యం వెళ్లేలాగే వీరంతా కలిసి గోదావరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే నదిలో ఒక చోట అంచనా తప్పి, ఊహించని విధంగా నీటి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతంలోకి దిగడంతో ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. మృతి చెందిన వారందరినీ గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన వారు మృతి చెందడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.



# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి


## ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్య



గూడూరు (సింధూర దర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా ; వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా అందించాలని శాఖా పరంగా ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వేసవికాలం ముగిసిన విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉందని ఏపీ ఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ గురవయ్య వెల్లడించారు. గూడూరు సబ్ డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో శనివారం అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సబ్ డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో డివిజన్ లోని విద్యుత్ అధికారులతో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా విద్యుత్ సరఫరా ఫిర్యాదులు నూతన లైన్ల ఏర్పాటు వాటిపై చర్చించారు. సిబ్బందికి ఆయన పలు సూచనలు తెలియజేశారు. డైరెక్టర్ గురవయ్య మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని విద్యుత్ సరఫరా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు వాటిపై చర్చించామని తెలిపారు. వేసవికాలం ముగిసిన విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉందని ఎప్పటికప్పుడు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందిస్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో నూతన లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని పారిశ్రామికంగా ఎక్కువ ఫ్యాక్టరీలు ఏర్పాటు అవుతున్నాయని విద్యుత్తు డిమాండ్ కూడా ఎక్కువగా రాబోయే రోజుల్లో ఉంటుందని అన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ నరేందర్ రెడ్డి, ఏ ఈలు పాల్గొన్నారు.

# మహనీయులను చిన్నతనం నుండే గుర్తించుకోవాలి

## టిడిపి మైనార్టీ జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం



గూడూరు (సింధూర దర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా; దేశ స్వాతంత్రం కోసం ఎందరో ముస్లింలు ప్రాణాలు అర్పించారని వారి చరిత్రలను పుస్తక రూపంలో నేటి తరం వరకు కలిసే విధంగా నసీర్ అహ్మద్ ఎంతో కృషి చేశారని దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను చిన్నతనం నుండే గుర్తుంచుకోవాలని టిడిపి మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధి రహీం వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన ముస్లింల పేర్లను తెలియజేస్తూ తయారుచేసిన స్టిక్కర్లను టిడిపి మైనారిటీ జిల్లా అధికార ప్రతినిధి రహీం పలు పార్టీల నాయకులు విద్యార్థులకు అందజేశారు. రహీం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ముస్లింలు కూడా ప్రాణాలు అర్పించారని వారి గురించి వారు చేసిన త్యాగాలను రీసెర్చ్ చేసి ప్రముఖ చరిత్రకారులు పుస్తకాన్ని రచించి అందరికీ తెలియజేశారని ఫ్రీడమ్ ఫైటర్స్ పేర్లను తెలియజేస్తూ శనివారం స్టిక్కర్లను అందిస్తున్నామని చిన్నతనం నుండే వీరందరి గురించి తెలుసుకోవాలని దేశ స్వాతంత్ర ఉద్యమంలో ముస్లింలు ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్ , భాస్కర్ గౌడ్, కుమార్, శశి,అల్లి భాష ,నాజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వారాహి అమ్మవారికి గుప్తా నవరాత్రి ఉత్సవాలు

గూడూరు (సింధూర దర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ విజయ దుర్గ ఉపపీఠంలో శ్రీ వారాహి అమ్మవారి గుప్తా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారాహి అమ్మవారి జయంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయం నుండి ఆలయ చైర్మన్ అరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో పసుపు కుంకుమ చీర గాజులు తదితర పూజా సామాగ్రి తో సారెను మంగళ వాయిద్యాలతో మహిళ భక్తులు ఉత్సవంగా శ్రీ విజయ దుర్గ ఉప పీఠం వరకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. పీఠం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం పలక మండలి కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు .





# శోభాయమానంగా జగన్నాథ రథయాత్ర

## హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో మారుమోగిన గూడూరు పురవీధులు

## కోలాహలంగా వేలాదిమంది భక్తుల నడుమ సాగిన జగన్నాథ రథయాత్ర

## రథయాత్రలో పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు

గూడూరు (సింధూర దర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా ;

నెల్లూరు ఇస్కాన్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో 12వ జగన్నాథ రథయాత్ర పట్టణ పురవీధుల్లో వైభవంగా సాగింది. భక్తులు హరే రామ హరే కృష్ణ నామస్మరణ చేస్తూ రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న నారాయణమ్మ దేవస్థానం నుండి నెల్లూరు ఇస్కాన్ ఆధ్వర్యంలో 12వ జగన్నాథ రథయాత్ర వైభవంగా ప్రారంభమైంది. పట్టణ పురవీధుల్లో రథయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మంగళ వాయిద్యాలు , కేరళ బ్యాండ్ కోలాటం పండరి భజన విచిత్ర వేషధారణ భక్తులను ఆకట్టుకున్నాయి. హరే రామ హరేకృష్ణ నా నమస్కారాలు చేస్తూ భక్తులు ముత్యాలు చేశారు. ఈ రథోత్సవంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.







# తండ్రి జ్ఞాపకార్థం కుమారులు సేవా కార్యక్రమాలు




గూడూరు( సింధూరదర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా; క్లబ్ ద్వారా ప్రతి ఏడాది కొణిదల ముని రామయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు తిరుమూరు సురేష్ రెడ్డి తెలిపారు. చిల్లకూరు మండలంలోని కడివేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు స్టూడెంట్ స్టేషనరీ రాక్స్ మరియు పోడియంను అందజేశారు.

రోటరీ క్లబ్ అద్వర్యంలో కొణిదల ముని రామయ్య తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కొణిదల మునిభాస్కర్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొణిదల మునిగిరీష్ దాతృత్వంతో చిల్లకూరు మండలం కడివేడు జడ్పీ ఉన్నత పాఠశాలకు 30 వేల రూపాయలు విలువ చేసే స్టూడెంట్ స్టేషనరీ రాక్స్ మరియు పాఠశాలకు పోడియం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు తిరుమూరు సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. మా క్లబ్ ద్వారా ప్రతి ఏడాది మునిరామయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మునిగిరీష్, ముని భాస్కర్ల దాతృత్వంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమ న్నారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దశరథరామి రెడ్డి, దాతలు మునిగిరీష్, ముని భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు నిరంజన్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, హరిప్రసాద్, శ్రీధర్ రెడ్డి, టీవీ రవికుమార్, రాంప్రసాద్, తాళంకి వెంకట సురేష్ బాబు,జగదీష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, బలరామి రెడ్డి, స్థానిక నాయకులు ప్రసాద్,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

గుంతకల్లు (సింధూర దర్శిని):

గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానం ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, ఆధ్వర్యంలో ఆలయ ముందు భాగంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఓమినీ హాస్పిటల్ కర్నూల్ వారు ఆలయ యావన్మంది సిబ్బందికి, భక్తులకు, గ్రామ ప్రజలకు సుమారుగా 700 మందికి ఉచిత వైద్య పరీక్షలు బిపి, షుగర్, పల్స్, గుండెకు సంబంధించి ఈసీజీ, టూడి, ఎకో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు కె, రాఘవాచార్యులు కర్నూలు ఓమినీ హాస్పిటల్ డాక్టర్ ఇందు ప్రకాష్ రెడ్డి, కార్డియాలజిస్ట్ డా, శిశిర జనరల్ మెడిసిన్ డా, సుదీప, డా, శ్రీజ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి యస్. హరిప్రసాద్‌యాదవ్, సహాయ కార్యనిర్వహణ అధికారి, పర్యవేక్షకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నెల్లూరులో ఘనంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

## వర్చువల్ విధానంలో 101 ఎలక్ట్రిక్ చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

### కాలుష్య రహిత, స్వచ్ఛమైన నెల్లూరు లక్ష్యంగా మరో ముందడుగు



నెల్లూరు (సింధూర దర్శిని) 18 జూలై నెల్లూరు జిల్లా ; నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సోమవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా గుడివాడ నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో నెల్లూరు నగరానికి మంజూరైన 101 ఎలక్ట్రిక్ డోర్-టు-డోర్ చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగర మేయర్ సుజాత, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, మున్సిపల్ కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్--స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పనిచేస్తున్నారని కొనియాడారు. నెల్లూరు నగరానికి ప్రభుత్వం మొత్తం 200 ఎలక్ట్రిక్ ఆటోలను మంజూరు చేయగా, తొలి విడతలో 101 వాహనాలను ప్రారంభించడం సంతోషకరమన్నారు. నెల్లూరు రూరల్ సమీపంలోని దొంతాలి వద్ద ఏర్పాటుచేసిన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను కూడా సీఎం ప్రారంభించారని అజీజ్ చెప్పారు. ఈ-ఆటోల వినియోగంతో నెలకు సుమారు 25 వేల లీటర్ల డీజిల్ ఆదా కావడంతో పాటు వాయు కాలుష్యం తగ్గి నగరపాలక సంస్థ నిర్వహణ వ్యయాలు కూడా గణనీయంగా తగ్గనున్నాయని తెలిపారు.

అదేవిధంగా ప్రతి వాహనానికి జియో ఫెన్సింగ్ వ్యవస్థను అనుసంధానించడం ద్వారా 100 శాతం డోర్-టు-డోర్ చెత్త సేకరణను పకడ్బందీగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి స్వచ్ఛ నెల్లూరు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ వై.పి. నందన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలిసారిగా నెల్లూరులో ప్రవేశపెట్టిన ఈ ఆధునిక ఎలక్ట్రిక్ ఆటోలు నగర పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. నగరంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటి నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరించి 100 శాతం డోర్-టు-డోర్ కలెక్షన్ లక్ష్యాన్ని సాధించేందుకు ఇవి దోహదపడతాయన్నారు. గ్రీన్ ఎనర్జీ ఆధారిత ఈ వాహనాల ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర వాతావరణాన్ని కల్పించవచ్చని తెలిపారు.

నెల్లూరులో ప్రతిరోజూ ఉత్పత్తయ్యే చెత్తను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి విద్యుత్, ఇంధనంగా మార్చేందుకు దొంతాలి వద్ద ఏర్పాటు చేస్తున్న వేస్ట్-టు-ఎనర్జీ ప్రాజెక్టు కూడా నగర పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. తొలుత స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ముఖ్యమంత్రి తో వర్చువల్ గా మాట్లాడారు. స్వచ్ఛ నెల్లూరు సాకారం దిశగా గొప్ప కార్యక్రమం ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి కి, మంత్రి నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగరంలో నూటికి నూరు శాతం చెత్త సేకరణకు ఈ ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతో ఉపయోగపడతాయని, చిన్నచిన్న సందుల్లో కూడా చెత్త సేకరణకు వీలవుతుందని చెప్పారు. దీంతో నగరంలో కాలుష్యం బాగా తగ్గి పరిశుభ్రమైన నగరంగా నెల్లూరు మారుతుందని, ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టేందుకు నెల్లూరుకు 200 ఎలక్ట్రిక్ ఆటోలు కేటాయించడం పట్ల మరొకసారి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక మహిళా నేత కప్పిర రేవతి సీఎం తో ఈ కార్యక్రమం గురించి ముఖాముఖిగా మాట్లాడారు. గత ప్రభుత్వం కుప్పలు కుప్పలుగా చెత్తను మిగిల్చి వెళ్లిందని, తమ ప్రభుత్వం ఆ చెత్తను సంపదగా మార్చేందుకు బృహత్తర కార్యక్రమాలు చేపడుతుందని ఈ సందర్భంగా సీఎం కి, మంత్రి పొంగూరు నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమాలతో నెల్లూరు నగరం స్వచ్ఛ నగరంగా మారుతుందని ఆమె సీఎం తో తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ పనితీరు అవార్డు

గుడివాడ సింధూరదర్శిని: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్ - 30 డేస్ ప్రోగ్రామ్" లో 3 లక్షలకు పైగా జనాభా కలిగిన పట్టణ స్థానిక సంస్థల విభాగంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ "బెస్ట్ పెర్ఫార్మింగ్ "గా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును గుడివాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ తరపున మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఓ. దినేష్ శనివారం స్వీకరించారు. ఈ పురస్కారం నగర పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు, అధికారులు, పారిశుధ్య కార్మికులు మరియు ప్రజల సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా నిలిచింది. ఈ విజయానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ పరిపాలన శాఖ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది మరియు నగర ప్రజలందరికీ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. "మన నగరం - మన బాధ్యత - మన గర్వం" అనే భావనతో ప్రతి పౌరుడు పరిశుభ్రమైన, హరితమైన నెల్లూరు నిర్మాణానికి ఇదే ఉత్సాహంతో నగర ప్రజలు సహకరించాలని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేస్తోంది.

# కాణిపాకంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

### ఆలయ ఈవో పెంచల కిషోర్ , ఆలయ చైర్మన్ మణి



కాణిపాకం ( సింధూర దర్శిని) 18 జూలై చిత్తూరు జిల్లా ; కాణిపాకం స్వయంభు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, దేవస్థానం అతిథి గృహం నందు దేవస్థానం చైర్మన్ మణి నాయుడు మరియు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , దేవస్థానం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీగా బయలుదేరి ఆలయ మాడా వీధులు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో తిరిగి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ పై మరియు పారిశుధ్యం పై భక్తులకు మరియు షాపుల వారికి తోపుడు బండ్ల వారికి, అవగాహన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, శివ ప్రసాద్, ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, సూపర్డెంట్ కోదండపాణి, ఇంజనీరింగ్ ఏ.ఈలు, శానిటారీ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీకట్టా పుట్టలమ్మతల్లి జాతర మహోత్సవం




రైల్వే కోడూరు, (సింధూరదర్శిని) : తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద స్వయంభుగా వెలసిన శ్రీ కట్టా పుట్టాలమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్న సందర్భంగా భక్తాదులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకునే అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించి జాతరను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. కట్టాపుటాలమ్మ ఆదివారం జరుగుతున్న సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకములు పూజలు మరియు పొంగుబాలను నైవేద్యంగా సమర్పిస్తారని అనంతరం కోలాటం పండరి భజన కార్యక్రమంలో నిర్వహించదల్చామని అంతేకాకుండా మధ్యాహ్నం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కావున అమ్మవారికి అత్యంత వైభవంగా జరుగు ఈ జాతరలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది.

# ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ : ఎమ్మెల్సీ

### పాఠశాల అప్ గ్రేడ్ పై తల్లిదండ్రుల హర్షం

ఒంటిమిట్ట (సింధూర దర్శిని)

ఒంటిమిట్ట మండలంలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల ను ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తనిఖీ చేశారు శనివారం ఉదయం ఆయన పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. చిన్న కొత్తపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల ను హేతుబద్ధీకరణ లో భాగంగా గత ఏడాది ప్రాథమిక పాఠశాలగా మార్చారు దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చేశారు తమ పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే కష్టమని ఇక్కడనే చదువుకునేలా అవకాశం కల్పించాలని కోరారు దీంతో గత ఏడాది డీఈవో శంషుద్దీన్ ఆర్డీవో మరికొందరు అధికారులు పాఠశాలను పరిశీలించి తల్లిదండ్రులతో చర్చించి పాఠశాలను ఇక్కడే యధాతథంగా ఉంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకుడు బొబ్బిలి రాయుడు స్థానిక టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వీరిద్దరి సహకారంతో తిరిగి ఈ ఏడాది పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు చేస్తూ అనుమతులు ఇచ్చారు దీంతో పాఠశాల తల్లిదండ్రులు సంతోషముతో కొద్దిరోజుల క్రితం పాఠశాల



ఆవరణములో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మహిళలు సంతోషం వ్యక్తం చేశారు ఈ పాఠశాలను శనివారం ఉదయం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పరిశీలించి తల్లిదండ్రులతో పిల్లలతో ఉపాధ్యాయులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసేదారి సక్రమంగా లేదని రోడ్డును వేయాలని ఆయన దృష్టికి మహిళలు తీసుకొచ్చారు పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చామని అందుకు తగిన విధంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన తెలిపారు అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వారికి తెలియజేశారు అంతకుముందుగా ఈ ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు అంగన్వాడీ కార్యకర్తతో పిల్లల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు పిల్లల మరుగుదొడ్లు సక్రంగా లేకపోవడంతో వాటికి మరమ్మతులు చేయించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, తమ్మిశెట్టి అయ్యవారయ్య, శ్రీనివాసులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# బోడపాడు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

అమృతలూరు సింధూరదర్శిని: వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు శనివారం అమృతలూరు మండలం బోడపాడు గ్రామంలో నిర్వహించిన"స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనంద బాబు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్య వంతంగా తీర్చిదిద్దే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక-హానికర వ్యర్థాలు అనే నాలుగు రకాలుగా తప్పనిసరిగా వేరు చేసి అందించాలని సూచించారు. తడి చెత్తను ప్రతిరోజూ, పొడి చెత్తను ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రత్యేక సేకరణకు ఇవ్వాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత విధానంలో నిర్వహించడం, మొక్కలను నాటి సంరక్షించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువత కలిసి మానవహారం నిర్వహించి,"స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" లక్ష్య సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడం, మొక్కలను నాటి సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బోడపాడు గ్రామ అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆనందబాబు సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, కేంద్రంలోని మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి సక్రమంగా అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం గ్రామాభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ,ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్రభుత్వసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలఅమలుపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందబాబు గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ పెద్దలు, మహిళలు,యువత, స్కూల్ పిల్లలు అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛత సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




బాపట్ల సింధూరదర్శిని: బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. దివ్యతేజోమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.హిమబిందు ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమైంది. ఈసందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అతిథులు మరియు వైద్యులకు ఇండోర్ మొక్కలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు తమ సేవలను అందించారు. కంటి వైద్య పరీక్షలు: జి. అజయ్ ఆప్తాలమిక్ ఆఫీసర్
దంత వైద్య పరీక్షలు: డా. నవ్య (బీడీఎస్), డా. దివ్య (బీడీఎస్), సిరి డెంటల్ కేర్, బాపట్ల.
చర్మం మరియు హెయిర్ వైద్య పరీక్షలు: డా. కె. మధు బాబు, రెనీస్ రీజాయిస్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్.స్త్రీల వైద్య పరీక్షలు: డా. హసీనా బేగం (ఎంబీబీఎస్, డీజీఓ), విజయ హాస్పిటల్, చీరాల.ఈ వైద్య శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 949 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.
అందులో:కంటి పరీక్షలు: 256
దంత పరీక్షలు: 122
చర్మం ఌ హెయిర్ పరీక్షలు: 356
స్త్రీల వైద్య పరీక్షలు: 215 .
వైద్యులు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. కె.కృష్ణకుమారి, జి.కళ్యాణి సమన్వయం చేయగా, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు.
కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. హిమబిందు, వైస్ ప్రిన్సిపాల్ ఐ హరిత వైద్యబృందానికి, ముఖ్యఅతిథులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అభినందనలు తెలియజేస్తూ, సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం






వినుకొండ- సింధూరదర్శిని: ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నియోజకవర్గ స్థాయి సమావేశం శనివారం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో జరిగింది. వినుకొండ ఏరియా కార్యదర్శి వేముల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ సమావేశానికి మాజీ ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మరియు కృష్ణ,గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జోసఫ్ సుధీర్ బాబు మరియు జిల్లా కార్యదర్శి ఏ. ఏమండీ ముఖ్య అతిథు లుగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు, ఇంతవరకు పిఆర్సి నియమించక పోవడం బాధాకరమని అన్నారు. 2012కు ముందు నీయమితులైన ఉపాధ్యాయులకు TET అర్హత సాధించా లని నియమం పెట్టడం దుర్మార్గపు చర్య అని, ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రంతో మాట్లాడి నిబంధనలను సవరించి TET నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ వేసి , IR ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను పోటీ చేయుచున్నానని గతంలో ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులుగా ఫ్యాప్టో చైర్మన్గా జెఏసి సెక్రటరీ జనరల్గా ప్రస్తుతం జాతీయ ఆర్థి కార్యదర్శిగా పనిచేస్తూ ఉపాధ్యాయ రంగంలో ఎన్నో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశాను. రాబోయే రోజుల్లో కూడా శాసన మండల ద్వారా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను అని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమండీ మాట్లాడుతూ ఉద్యమ నాయకులైన సుధీర్బాబుని గెలిపించుకోవడం మనందరికీ చాలా అవసరం అని దానికై ప్రతి ఎస్టియు కార్యకర్త కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. మరొక ముఖ్య అతిథి ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పెండింగ్ సమస్యలైనా అప్రెంటి విధానం రద్దు, ఇంక్రిమెంట్లు మంజూరు, 398 టీచర్లకు రెగ్యులర్ స్కేలు వర్తింపు చేయడానికి కృషిచేసిన మన రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జోసఫ్ సుధీర్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, వినుకొండ ఏరియాలోని ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ ఏపీ మోడల్ స్కూల్ జిల్లా అధ్యక్షులు పడమటి సుబ్రహ్మణ్యం మరియు మాజీ రాష్ట్ర సిపిఎస్ అధ్యక్షులు గొడుగు ప్రతాపు, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ బిల్లా రాజా రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ రాజేశ్వరరావు ఖ.ప్రకాష్, సత్తార్, రామాచారి, కేజే రమేష్, ఆర్జే రమేష్ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# గుంటూరులో మహిళపై దాడి ఘటనలో చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం

## ఈ సంఘటన తనను కలచివేసిందని ఎక్స్ వేదికగా స్పందించిన ముఖ్యమంత్రి

అమరావతి, జులై 18 సింధూరదర్శిని: గుంటూరు కృష్ణబాబు కాలనీలో మహిళపై దాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏ మహిళనైనా అవమానించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, ఇలాంటి సంఘటనలకు సమాజంలో తావు లేదని స్పష్టం చేశారు. ఘటనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం ఎక్స్ వేదికగా తెలిపారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని, ఘటనకు సంబంధం ఉన్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, రాజకీయ పార్టీల పేరు చెప్పుకుని తప్పులు చేయాలనుకునే వారికి ఎలాంటి రక్షణ ఉండదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతి మహిళకు గౌరవం, భద్రత కల్పించే విషయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# భట్టిప్రోలులో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




భట్టిప్రోలు, సింధూరదర్శిని: సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడటాన్ని నిరోధిస్తే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని భట్టిప్రోలు మండల ప్రత్యేక అధికారి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్. వెంకట రమణ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం నిర్వహింప తలపెట్టిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి ఈ సందర్భంగా కొనసాగిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పలువురు అధికారులు, ప్రజలు, యానిమేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగానంతరం వాటిని బహిరంగ ప్రదేశాలలో పడవేయటం వలన అవి పర్యావరణ కాలుష్యాన్ని సృష్టిస్తున్నాయన్నారు. కనుక ఆ ప్లాస్టిక్ ను వినియోగించతానికి ప్రజలు స్వస్తి చెప్పాలన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని వర్షపు నీరు నిల్వచేరకుండా ప్రజలు తగులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అధికారులు కూడా ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటిస్తూ నీరు నిలవ లేకుండా చూడాలన్నారు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దారు జి. నాగరాజు, ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, సి.సి దాసరి హనోకు, మరియు యానిమేటర్లు, మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలలోని సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు భట్టిప్రోలులో ఉచిత మెగా వైద్య శిబిరం



భట్టిప్రోలు,సింధూరదర్శిని: మండల కేంద్రమైన భట్టిప్రోలులో భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (బి.ఎఫ్.ఎ) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సమావేశంలో పాల్గొన్న బి.ఎఫ్.ఏ సభ్యులు శనివారం తెలిపారు. సమావేశంలో పాల్గొన్న తూనుగుంట్ల సాయిబాబా, దొంతు ఆదినారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు మాస్టారు, బూర్లె కిరణ్ కుమార్, వంగర బాబూజీలు మాట్లాడుతూ ఈ నెల 19వ తమ్మన మల్లికార్జున రావు హైస్కూలు నందు ఉదయం గం 9.00 ల నుండి సాయంత్రం గం 5.00 ల వరకూ రమేష్ హాస్పిటల్ (గుంటూరు) వారు, భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (బి.ఎఫ్.ఏ)వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారన్నారు.ఈ అవకాశాన్ని భట్టిప్రోలు మండల ప్రజలు, చుట్టుప్రక్కల మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. స్పెషాలిటీ డాక్టర్లు కన్సల్టింగ్ మరియు టెస్టులు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నారన్నారు.డా.వివేక్ రెడ్డి హృదయ రోగం, డా.అతీష్ ఎముకలు మరియు కీళ్ళు, డా.భాగ్య, స్త్రీ ల వైద్య నిపుణులు. డా.టిడి.ఎల్.పి సాయికుమార్ మూత్ర పిండాల ఆరోగ్యం, డా. స్నేహ చర్మ సంబంధిత వ్యాధులు,డా.సుభా కట్టా సాధారణ ఆరోగ్యం సమస్యల నిపుణురాలు, హృదయ సంబంధిత,ఎముకల మరియు కీళ్ల, మూత్ర పిండాల ఆరోగ్య సమస్యలు, గ్యాస్, ఊపిరితిత్తులు, సాధారణ ఆరోగ్యంకు సంబంధించిన వైద్యులు పాల్గొనగా, ఇసీజి, ఎకో, బీపీ, ఆర్.బీ.యస్,పి.ఎఫ్.టి, సంబంధించిన టెస్టులు చేయబడతాయని వారు తెలిపారు. పరిసర గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

వినుకొండ, సింధూరదర్శిని: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం వారి భవన ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీమతి మాలపాటి వెంకట విజయ కుమారి, దేవి రెడ్డి వెంకట రమణారెడ్డిల పుట్టినరోజు సందర్భంగా మాలపాటి కోటిరెడ్డి, శ్రీమతి సుబ్బమ్మ దంపతుల కుమారుడు మాలపాటి భాస్కర్ రెడ్డి, శ్రీమతి కృష్ణవేణి కుమారుడు ప్రవణ కృష్ణలు వారి చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యా యులు వై. వి. సుబ్బయ్య శర్మ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని ఇదేవిధంగా సభ్యులందరూ సహకరించాలని కోరారు.

# తినాల్సిన పనిలేదు... చాక్లెట్ వాసనే శక్తినిస్తుందట!

**-చాక్లెట్ వాసనపై ఆసక్తికర అధ్యయనం**


**-డార్క్ చాక్లెట్‌తో వ్యాయామ పనితీరు మెరుగుదల**

**-ఆకలి, తినాలనే కోరిక తగ్గినట్లు గుర్తింపు**

**-ఇంకా లోతైన పరిశోధనలు అవసరమన్న నిపుణులు**

చాక్లెట్ తినకపోయినా.. దాని వాసన చూడడం వల్ల వ్యాయామంలో మెరుగైన ఫలితాలు రావొచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా డార్క్ చాక్లెట్ వాసన చూస్తే ఎక్కువసేపు వ్యాయామం చేయగలిగారని, అదే సమయంలో ఆకలి కూడా తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనం 'ఫ్రాంటియర్స్ ఇన్ ఫిజియాలజీ' జర్నల్‌లో ప్రచురితమైంది.

### ఏం చేశారు?



పరిశోధకులు 23 మంది ఆరోగ్యవంతమైన యువకులను ఎంపిక చేశారు. ప్రతి పరీక్షకు ముందు కనీసం 10 గంటలు ఆహారం తీసుకోకుండా ఉంచారు. తర్వాత వారికి 90 శాతం డార్క్ చాక్లెట్, 60 శాతం మిల్క్ చాక్లెట్, వాసనలేని నీటి నమూనాలను ఒక్కోటి 30 సెకన్ల పాటు వాసన చూపించారు. ఆ తర్వాత కాళ్ల కండరాలకు సంబంధించిన లెగ్ ఎక్స్‌టెన్షన్ వ్యాయామాన్ని అలసిపోయే వరకు చేయిం చారు. ప్రతి సెట్‌కు ముందు మళ్లీ అదే వాసన చూపించి ఆకలి, తినాలని పించడం, కడుపు నిండిన భావన వంటి అంశాలను నమోదు చేశారు.

### డార్క్ చాక్లెట్‌దే పైచేయి

డార్క్ చాక్లెట్ వాసన చూసిన వారు.. వాసనలేని గ్రూపుతో పోలిస్తే సగటున 18 లెగ్ ఎక్స్‌టెన్షన్లు ఎక్కువగా చేశారు. ఆశ్చర్యకరంగా.. వ్యాయామం కష్టంగా అనిపించలేదని కూడా తెలిపారు. అంతేకాదు ఆకలి, తినాలనే కోరిక తగ్గడంతో పాటు కడుపు నిండిన భావన కూడా ఎక్కువగా కనిపించింది. మిల్క్ చాక్లెట్ వాసన మాత్రం ఎక్కువ మందికి ఆహ్లాదకరంగా అనిపించినా.. ఆకలిని తగ్గించడంలో డార్క్ చాక్లెట్ స్థాయిలో ప్రభావం చూపలేదు.

### లోతైన పరిశోధన అవసరం

వాసన.. మెదడులో ఆకలి, భావోద్వేగాలను నియంత్రించే వ్యవస్థలతో నేరుగా సంబంధం ఉండటం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. హార్మోన్లు, మెదడు పనితీరును కూడా పరిశీలించలేదు. అందుకే ఈ ఫలితాలను అందరికీ వర్తింపజేయడానికి ఇంకా లోతైన పరిశోధనలు అవసరమని స్పష్టం చేశారు.

# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు.. రూ.10, రూ.20 నోట్లపై పైలట్ ప్రాజెక్ట్

**ప్లాస్టిక్ కరెన్సీ నోట్ల దిశగా ఆర్బీఐ కీలక ముందడుగు - అధునాతన పాలిమర్ షీట్ల కోసం గ్లోబల్ టెండర్లు జారీ**

**పైలట్ ప్రాజెక్టు కింద తొలుత రూ.10, రూ.20 నోట్ల పరిశీలన - మన్నిక పెంచి, ముద్రణ ఖర్చు తగ్గించడమే ప్రధాన లక్ష్యం**

**టెండర్లలో చైనా, పాకిస్థాన్ కంపెనీలపై కఠిన నిబంధనలు**

భారత కరెన్సీ స్వరూపాన్ని మార్చే దిశగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక ముందడుగు వేసింది. దేశంలో మరింత మన్నికైన, సురక్షితమైన పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా, తక్కువ విలువ కలిగిన నోట్ల కోసం పైలట్ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ ప్రాజెక్టు కోసం అవసరమైన ప్రత్యేక ముడిపదార్థం సరఫరా కోసం ఆర్బీఐ అనుబంధ సంస్థ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించింది. ఆర్బీఐ కరెన్సీ ముద్రణ విభాగమైన భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్ (బీఆర్బీఎన్ఎంపీఎల్), ఈ గ్లోబల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ (ఈఓఐ)ను నేడు జారీ చేసింది. అధునాతన భద్రతా ఫీచర్లను కలిగి ఉండే ఒపాసిఫైడ్ బైయాక్సియల్లీ ఓరియెంటెడ్ పాలీప్రొపైలిన్ (బీఓపీపీ) పాలిమర్ షీట్ల కోసం ఈ టెండర్ పిలిచారు. రెండు వేర్వేరు డినామినేషన్ల కోసం మొత్తం 68,000 రీముల (ఒక్కోదానికి 34,000 రీములు) మెటీరియల్ అవసరమని పేర్కొన్నారు. బిడ్లు దాఖలు చేయడానికి ఆగస్టు 18ని చివరి తేదీగా నిర్ణయించారు.

### తొలుత రూ.10, రూ.20 నోట్లతో ప్రయోగం

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, పైలట్ ప్రాజెక్టులో భాగంగా మొదట రూ.10, రూ.20 నోట్లను పరీక్షించే అవకాశం ఉంది. మార్కెట్లో ఈ నోట్ల చలామణి ఎక్కువగా ఉండటం, ఇవి త్వరగా పాడైపోతుండటంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ఫీల్డ్ ట్రయల్స్ వచ్చే ఏడాది ప్రారంభమయ్యే సూచనలు




కనిపిస్తున్నాయి. ఇవి విజయవంతమైతే 2027 నుంచి దశలవారీగా ప్లాస్టిక్ నోట్లను విస్తృతంగా చలామణిలోకి తీసుకురావొచ్చని భావిస్తున్నారు. అయితే, దీనిపై ఆర్బీఐ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ఏడాది మే, జూన్ నెలల్లో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, ప్లాస్టిక్ నోట్ల ప్రతిపాదన ప్రాథమిక పరిశీలనలో ఉందని, వాటి లాభనష్టాలను అంచనా వేస్తున్నామని వెల్లడించారు.

### ఎందుకీ మార్పు?

ప్రస్తుతం దేశంలో వాడుతున్న కరెన్సీ నోట్లను 100% కాటన్ ఆధారిత కాగితంతో ముద్రిస్తున్నారు. ఇవి రోజువారీ వాడకంలో త్వరగా చిరిగిపోవడం, మురికిగా మారడం జరుగుతోంది. దీనివల్ల ప్రతి ఏటా కొన్ని కోట్ల సంఖ్యలో పాత నోట్లను ఆర్బీఐ వెనక్కి తీసుకుని నాశనం చేయాల్సి వస్తోంది. ఆర్థిక సంవత్సరం 2025లో కరెన్సీ ముద్రణ ఖర్చు రూ. 6,372.8 కోట్లకు పెరిగింది. అంతకుముందు ఏడాది ఇది రూ. 5,101.4 కోట్లుగా ఉండేది. ఈ నేపథ్యంలో, మన్నికైన పాలిమర్ నోట్ల వైపు ఆర్బీఐ దృష్టి సారించింది.

పాలిమర్ నోట్లు కాగితం నోట్ల కంటే రెండు నుంచి ఐదు రెట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. దీంతో దీర్ఘకాలంలో ముద్రణ, పంపిణీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. ఇవి శుభ్రంగా ఉండటంతో పాటు, నకిలీ చేయడం కష్టతరం చేసే క్లియర్ విండోస్ వంటి అదనపు భద్రతా ఫీచర్లను కలిగి ఉంటాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా సహా 50కి పైగా దేశాలు ప్లాస్టిక్ నోట్లను విజయవంతంగా ఉపయోగిస్తున్నాయి.

### గత ప్రయత్నాలు.. ప్రస్తుత నిబంధనలు

భారత్‌లో ప్లాస్టిక్ నోట్ల ప్రయోగం ఇదే మొదటిసారి కాదు. 2012లో రూ.10 విలువైన 100 కోట్ల ప్లాస్టిక్ నోట్లను కొచ్చి, మైసూర్, జైపూర్ వంటి నగరాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని భావించినా, సాంకేతిక కారణాలతో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చ లేదు. తాజా టెండర్‌లో ఆర్బీఐ కఠినమైన నిబంధనలను విధించింది. చైనా, పాకిస్థాన్‌లలో కార్యకలాపాలు నిర్వహించే కంపెనీలకు ఇందులో పాల్గొనే అర్హత లేదని, ఆ దేశాల నుంచి ముడిసరుకును సేకరించరాదని స్పష్టం చేసింది. అలాగే, సరఫరా చేసే మెటీరియల్‌లో జంతువుల కొవ్వు ఉండకూడదని కూడా పేర్కొంది.

# పెళ్లికి ఓకే చెప్పే ముందు.. ఈ విషయాలు తప్పక మాట్లాడుకోండి..!

**ఇద్దరి ఆలోచనలు ఒకటేనా తెలుసుకోండి - తల్లిదండ్రులతో కలిసి ఉంటారా కనుక్కోండి**

**డబ్బుపై భాగస్వామి అభిప్రాయమేంటో అర్థం చేసుకోండి - పెళ్లి అంటే వారి దృష్టిలో ఏంటో తెలుసుకోండి**

**అలా ప్రశ్నల వరద పారించి భయపెట్టొద్దంటున్న నిపుణులు**



**పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులు కలిసి తీసుకునే అతిపెద్ద నిర్ణయం. కానీ చాలా సందర్భాల్లో పెళ్లి చూపులు మాత్రం కొన్ని నిమిషాల పరిచయానికే పరిమితమవు తాయి. ఇలాంటి సమయంలో రూపం, ఉద్యోగం మాత్రమే కాదు.. జీవితాంతం కలిసి నడిచే మనిషి ఆలోచనలు కూడా తెలుసుకోవాలి. అందుకే పెళ్లికి ఓకే చెప్పే ముందు కొన్ని విషయాలపై తప్పకుండా మాట్లాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.**

### ఇద్దరి ఆలోచనలు ఒకటేనా?

పెళ్లి తర్వాత ఐదేళ్లు, పదేళ్లకు ఎలా ఉండాలను కుంటున్నారో ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలి. ఉద్యోగం, పిల్లలు, విదేశాలకు వెళ్లడం వంటి అంశాల్లో ఇద్దరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కలలు వేర్వేరుగా ఉండొచ్చు. కానీ ఇద్దరి దారి ఒకే వైపు ఉండాలి.

### పెళ్లి తర్వాత కుటుంబ పాత్ర?

తల్లిదండ్రులతో కలిసి ఉంటారా.. వేరుగా ఉంటారా అనే విషయం ముందే స్పష్టతకు రావాలి. పండుగలు, కుటుంబ బాధ్యతలు, నిర్ణయాల్లో కుటుంబ సభ్యుల పాత్ర ఎంత ఉంటుందో తెలుసుకోవాలి. తర్వాత అపార్థాలు రాకుండా ఇది చాలా ఉపయోగపడుతుంది.

### డబ్బు విషయంలో ఇద్దరి ఆలోచన?

సంపాదన కంటే డబ్బును ఎలా ఖర్చు చేస్తారనేదే ముఖ్యం. పొదుపు, ఖర్చు, రుణాలపై ఇద్దరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. ఇంటి ఖర్చులను ఎలా నిర్వహించాలనుకుంటున్నారో కూడా మాట్లాడుకోవాలి.

### అభిప్రాయ భేదాలు వస్తే?

ప్రతి దంపతుల మధ్య విభేదాలు సహజమే. కానీ వాటిని ఎలా పరిష్కరిస్తారనేదే సంబంధాన్ని బలంగా నిలబెడుతుంది. కోపం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తిస్తారు.. క్షమాపణ చెప్పగలరా అనే విషయాలు తెలుసుకోవాలి.

### పెళ్లి అంటే వారి దృష్టిలో ఏంటి?

ఒక్కో వ్యక్తికి పెళ్లిపై ఒక్కో అభిప్రాయం ఉంటుంది. కొందరికి అది బంధం అయితే, మరికొందరికి కుటుంబ బాధ్యత. జీవిత భాగస్వామి నుంచి ఏం ఆశిస్తున్నారో ముందే మాట్లాడుకోవాలి.

### ప్రశ్నల వరద పారించొద్దు

పెళ్లి చూపులను ఇంటర్వ్యూలా మార్చకూడదు. సహజంగా మాట్లాడుకుంటూ ఒకరినొకరు అర్థం చేసు కోవాలి. ఎదుటి వ్యక్తి కూడా మీ గురించి తెలుసుకోవా లనే ఆసక్తి చూపుతున్నారా లేదా గమనించాలి.

### పర్ఫెక్ట్ వ్యక్తి కోసం చూడొద్దు

ప్రతి మనిషిలో కొన్ని మంచి లక్షణాలు ఉంటాయి. కొన్ని లోపాలు కూడా ఉంటాయి. అన్ని విషయాల్లో ఒకేలా ఉండాల్సిన అవసరం లేదు. భిన్నాభిప్రాయాలను గౌరవించగలగడం ముఖ్యం.

### నిర్ణయంలో తొందరపడొద్దు

కుటుంబ సభ్యుల ఒత్తిడి వల్ల త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అవసరమైతే మరోసారి కలవండి. పెళ్లి ఏర్పాట్ల కంటే రోజువారీ జీవితంపై ఎక్కువగా మాట్లాడండి. పెళ్లి వేడుక ఒక్కరోజే ఉంటుంది. కానీ వైవాహిక జీవితం మాత్రం ఎన్నో సంవత్సరాలు కొనసాగుతుంది. అందుకే బయోడేటా చూసి కాదు.. మనిషిని అర్థం చేసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.



# తక్కువ ఖర్చుతో గుండెకు రక్షణ.. ఈ పండ్లను మిస్ కాకండి

**పండ్లలో ఉండే పీచు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లతో గుండెకు మేలు**

**బెర్రీల్లో యాంటీఆక్సిడెంట్లు, పీచు**

**నారింజలోని ఫ్లేవనాయిడ్లతో రక్తనాళాల మెరుగైన పనితీరు**

**అవకాడోలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు**

**దానిమ్మలోని పాలిఫెనాల్స్‌తో ఆక్సిడేటివ్ ఒత్తిడి తగ్గింపు**

**అరటిపండులోని పొటాషియంతో రక్తపోటు నియంత్రణ**

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మందుల కంటే ముందు ఆహారంపైనే దృష్టి పెట్టాలి. పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా కొన్ని పండ్లలో ఉండే పీచు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు గుండెకు మేలు చేస్తాయి. రోజువారీ ఆహారంలో వీటికి చోటు కల్పిస్తే గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. పైగా ఇవి అన్ని పండ్ల దుకాణాల్లో లభించేవే. అలాగే అందుబాటు ధరలోనూ ఉంటాయి. సామాన్యులు సైతం కొని తినొచ్చు.

బెర్రీలు: వీటిలో యాంటీఆక్సిడెంట్లు, పీచు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసయానిన్స్ వంటి సమ్మేళనాలు రక్తనాళాలను ఆక్సిడేటివ్ ఒత్తిడి నుంచి కాపాడతాయి. పీచు ఎల్‌డీఎల్ (చెడు) కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో ఉపయోగపడుతుంది.

నారింజ: నారింజల్లో విటమిన్-సి, పొటాషియం, పీచు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో ఉండే సిట్రస్ ఫ్లేవనాయిడ్లు రక్తనాళాల పనితీరుకు మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. విటమిన్-సి రక్తనాళాలపై ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తుంది.

అవకాడో: వీటిలో మోనో అన్‌సాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే పీచు, పొటాషియం కూడా గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. మంచి కొలెస్ట్రాల్ సమతుల్యతను నిలబెట్టడంలో ఈ పోషకాలు సహకరిస్తాయి.

దానిమ్మ: దీంట్లో పాలీఫెనాల్స్ అనే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలపై ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గిస్తాయి. రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

అరటిపండు: అరటిపండులో పొటాషియం, పీచు మంచి మోతాదులో ఉంటాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. పీచు కొలెస్ట్రాల్ నియంత్రణకు తోడ్పడుతుంది. ఈ రెండు కలిసి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడతాయి.

# ఆంధ్రప్రదేశ్‌లో గోల్ఫ్ టూరిజం అభివృద్ధిపై కపిల్ దేవ్‌తో మంత్రి కందుల దుర్గేష్ చర్చలు

న్యూఢిల్లీ/అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం అభివృద్ధి, తద్వారా పర్యాటక రంగాన్ని బలోపేతం చేసే అంశాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నోయిడా (ఢిల్లీ)లో సుప్రసిద్ధ క్రికెట్ మరియు గోల్ఫ్ క్రీడాకారుడు, పీజీటీఐ అధ్యక్షుడు కపిల్ దేవ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలపై ఇరువురు



సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అమరావతి ప్రాంతాలలో గోల్ఫ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు గల సాధ్యాసాధ్యాలను మంత్రి దుర్గేష్ .. కపిల్ దేవ్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించాల్సిందిగా కపిల్ దేవ్‌ను మంత్రి దుర్గేష్ అధికారికంగా ఆహ్వానించారు.

# అప్పట్లో పసికందు.. ఇప్పుడు ఫైనల్లో ప్రత్యర్థి.. ఇది నమ్మశక్యంగా లేదన్న మెస్సీ

వరల్డ్ కప్ ఫైనల్ ముందు లామిన్ యమల్‌తో తన పాత ఫొటోపై స్పందించిన మెస్సీ

యమల్ ప్రపంచస్థాయి ఆటగాడు.. కానీ ఈసారి అతడిని గెలవనివ్వం అని వ్యాఖ్య

ఈ ఫొటో ఏఐ అనుకున్నా.. ఇది నమ్మలేని నిజం అన్న స్పెయిన్ ఆటగాడు మెరినో

మెస్సీ గెలవాలో, యమల్ గెలవాలో తెలియడం లేదంటున్న బార్సిలోనా అభిమానులు



ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్స్‌కు ముందు ఫుట్‌బాల్ ప్రపంచంలో ఒక పాత ఫొటో పెను సంచలనంగా మారింది. అర్జెంటీనా సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ, స్పెయిన్ యువ సంచలనం లామిన్ యమల్‌తో ఉన్న ఈ ఫొటోపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అర్జెంటీనా–స్పెయిన్ జట్ల మధ్య జరగనున్న తుది పోరుకు ముందు మెస్సీ విలేకరులతో ఈ ఫొటోపై స్పందించాడు. 18 ఏళ్ల క్రితం తాను స్నానం చేయించిన ఓ పసికందు ఇప్పుడు తనకు వరల్డ్ కప్ ఫైనల్లో ప్రత్యర్థి కావడం నమ్మశక్యంగా లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.

న్యూయార్క్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మెస్సీ మాట్లాడుతూ.. "ఆ ఫొటో అద్భుతమైనది. అతను పసికందుగా ఉన్నప్పుడు నేను ఆ ఫొటో దిగాను. ఇప్పుడు మేమిద్దరం వరల్డ్ కప్ ఫైనల్లో ఒకరిపై ఒకరు పోటీ పడుతుండటం నమ్మశక్యంగా లేదు. ఇది నిజంగా విచిత్రమైన అనుభూతి" అని అన్నాడు.

యమల్‌ను ప్రశంసలతో ముంచెత్తిన మెస్సీ, అదే సమయంలో తన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాడు. "యమల్ ప్రస్తుతం ప్రపంచంలోని అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతను విజయం సాధించాలని కోరుకుంటున్నా, ఎందుకంటే అతని విజయం బార్సిలోనా క్లబ్ విజయం. అయితే, ఈ ఫైనల్లో మాత్రం అతడిని తన అత్యుత్తమ ప్రదర్శన చేయకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తాం. స్పెయిన్ గొప్ప జట్టు, కేవలం యమల్ మాత్రమే కాదు. మాకూ సొంత అస్త్రాలు ఉన్నాయి" అని స్పష్టం చేశాడు.

"యమల్ ఒక అద్భుతమైన ఆటగాడు, ఒక గ్లోబల్ స్టార్. అతనికి 19 ఏళ్లే.. ముందు మంచి భవిష్యత్ ఉంది. అయితే, ఈసారి అతను ఛాంపియన్ కాకుండా ఉండేందుకు మా సర్వశక్తులు ఒడ్డుతాం" అని మెస్సీ వ్యాఖ్యానించాడు.

**18 ఏళ్ల నాటి ఆ ఫొటో కథ ఇదీ..**

సుమారు 18 ఏళ్ల క్రితం, 2007లో బార్సిలోనా ఫుట్‌బాల్ క్లబ్ స్టేడియంలో ఈ ఫొటో తీశారు. స్థానిక 'స్పోర్ట్' అనే పత్రిక యూనిసెఫ్‌తో కలిసి ఓ ఛారిటీ క్యాలెండర్‌ను రూపొందించింది. అందులో భాగంగా అప్పటికే స్టార్‌గా ఉన్న మెస్సీ, పసికందుగా ఉన్న యమల్‌కు స్నానం చేయిస్తున్న ఫొటోను చిత్రీకరించారు. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఆ గురుశిష్యులే ప్రపంచకప్ ఫైనల్లో తలపడనుండటం విశేషం.

ఈ ఫొటోపై యమల్ సహచర ఆటగాడు మైకెల్ మెరినో కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. "నేను ఆ ఫొటోను మొదటిసారి చూసినప్పుడు, అది ఏఐ సృష్టించిందేమో అనుకున్నా. అది నిజం కాదనుకున్నా. ఇద్దరు గొప్ప ఆటగాళ్లు ఇలా ఒక ఫొటోలో ఉండటం నమ్మలేని నిజం" అని అన్నాడు.

**రెండుగా చీలిన అభిమానుల హృదయం**

ఈ చారిత్రక ఫైనల్ బార్సిలోనా అభిమానులను తీవ్ర సందిగ్ధంలో పడేసింది. క్లబ్‌కు ఆడిన ఇద్దరు దిగ్గజాల మధ్య ఎవరికి మద్దతివ్వాలో తెలియక తికమకపడుతున్నారు. "నా హృదయం రెండుగా చీలిపోయింది. మెస్సీ గెలవాలని కోరుకోవాలో, యమల్ గెలవాలని కోరుకోవాలో నాకు తెలియడం లేదు" అని మోన్‌ఫోర్ట్ అనే 58 ఏళ్ల బార్సిలోనా అభిమాని వాపోయాడు. "ఆల్‌టైమ్ బెస్ట్ ప్లేయర్ (మెస్సీ)పై నాకు ఎప్పటికీ ప్రేమ ఉంటుంది, కానీ యమల్ ఇక్కడ సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నాడు. అతను విభిన్న స్పెయిన్‌కు ప్రతీకగా నిలుస్తున్నాడు. బహుశా ఇద్దరూ గెలవొచ్చేమో" అని ఆయన చమత్కరించారు. ఈ ఫైనల్ కేవలం ఒక క్రీడాపోటీగానే కాకుండా, ఒక తరం నుంచి మరో తరానికి మారిన ఫుట్‌బాల్ వారసత్వానికి ప్రతీకగా నిలవబోతోంది.

## సెమీస్‌లో చెన్ యుఫెయ్ వాకౌట్..

జపాన్ ఓపెన్ ఫైనల్లో పీవీ సింధు

జపాన్ ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ ఫైనల్‌కు చేరిన సింధు

సెమీస్‌లో గాయంతో మధ్యలోనే వైదొలిగిన చైనా క్రీడాకారిణి చెన్ యుఫెయ్

ప్రత్యర్థి వైదొలిగే సమయానికి 21-19, 15-10 తేడాతో ఆధిక్యంలో ఉన్న సింధు

ఈ సీజన్‌లో సింధుకు ఇదే తొలి ఫైనల్ కావడం విశేషం

ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 9వ స్థానానికి చేరి తిరిగి ఫామ్‌లోకి వచ్చిన వైనం



భారత స్టార్ షట్లర్, తెలుగు తేజం పీవీ సింధు అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ జపాన్ ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇవాళ జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్ మ్యాచ్‌లో చైనాకు చెందిన ప్రపంచ 4వ ర్యాంకర్, మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫెయ్ గాయం కారణంగా మధ్యలోనే వైదొలగడంతో సింధు విజయం సాధించింది. ఈ విజయంతో సింధు ఈ సీజన్‌లో తొలిసారి ఒక టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరినట్లయింది. మ్యాచ్ ప్రారంభం నుంచే సింధు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. తన దూకుడైన ఆటతీరు, వేగవంతమైన కదలికలతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. తొలి గేమ్‌లో ఒక దశలో నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. అయితే, చెన్ యుఫెయ్ బలంగా పుంజుకుని స్కోరును 19–19తో సమం చేసింది. కీలకమైన ఆ సమయంలో సింధు ఒత్తిడిని జయించి, నిలకడగా ఆడి తొలి గేమ్‌ను 21–19 తేడాతో కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లోనూ సింధు అదే జోరు కొనసాగించింది. ఆరంభం నుంచే ర్యాలీలను శాసిస్తూ వేగంగా పాయింట్లు సాధించింది. అనతికాలంలోనే 15–10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ పూర్తిగా సింధు చేతుల్లోకి వెళుతున్న సమయంలో, తొడ కండరాల గాయంతో బాధపడుతున్న చెన్ యుఫెయ్ ఆటను కొనసాగించలేక రిటైర్డ్ హర్ట్‌గా వైదొలిగింది. దీంతో సింధు ఫైనల్‌కు చేరినట్లు అంపైర్లు ప్రకటించారు.

2026లో సింధు ప్రదర్శిస్తున్న అద్భుతమైన పునరాగమనంలో ఈ విజయం మరో మైలురాయి. ఈ ఏడాదిని ప్రపంచ 18వ ర్యాంకర్‌గా ప్రారంభించిన 31 ఏళ్ల సింధు, వరుస విజయాలతో ప్రస్తుతం 9వ ర్యాంకుకు చేరుకుని తిరిగి తన ఫామ్‌ను అందుకున్నట్లు నిరూపించుకుంది. ఈ సీజన్‌లో మలేషియా ఓపెన్ (సూపర్ 1000), ఆస్ట్రేలియన్ ఓపెన్ (సూపర్ 500) తర్వాత సింధు సెమీ ఫైనల్ చేరడం ఇది మూడోసారి.కాగా, శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్ క్రీడాకారిణి నొజోమి ఒకుహార కూడా గాయంతో వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో ఆమె నేరుగా సెమీస్‌కు అర్హత సాధించింది. 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత ఒక సూపర్ 750 టోర్నమెంట్‌లో సింధు సెమీఫైనల్‌కు చేరడం ఇదే తొలిసారి. ఆదివారం జరిగే ఫైనల్లో జపాన్ క్రీడాకారిణి అకానె యమగుచి లేదా ఇండోనేషియాకు చెందిన పుత్రి కుసుమ వర్ధనితో సింధు తలపడనుంది.



## దెయ్యాల ఇంట్లో ఒక్క రాత్రి...

రూ.52 వేల జీతం! జపాన్‌లో వింత ఉద్యోగం

చాలాకాలం తర్వాత మృతదేహాలు బయటపడిన ఇళ్లను జపాన్‌లో 'జికో బుక్కెన్'గా పిలుపు

వాటిలో ఉండడానికి, కొనడానికి ముందుకు రాని జనాలు

దీంతో కొత్త తరహా ఉద్యోగాలు ప్రవేశపెట్టిన రియల్ ఎస్టేట్ రంగం

ఒక రాత్రి ఇంట్లో ఉండి దెయ్యాలు లేవని ధ్రువీకరించడమే పని

దెయ్యాలు ఉన్నాయనే ప్రచారంతో ఖాళీగా పడి ఉన్న ఇళ్లకు అద్దెదారులు దొరకడం లేదు. ఈ సమస్యకు జపాన్‌లో వినూత్న పరిష్కారం కనిపెట్టారు. అలాంటి ఇళ్లలో ఒక రాత్రి గడిపితే 88 వేల యెన్ (సుమారు రూ.52 వేలు) చెల్లించే కొత్త ఉద్యోగం అక్కడ చర్చనీయాంశంగా మారింది. ఇళ్లలో ఎలాంటి అతీంద్రియ శక్తులు లేవని నిర్ధారించి కొనుగోలుదారులు, అద్దెదారుల్లో ఉన్న భయాన్ని తొలగించడమే దీని ఉద్దేశం.

**'జికో బుక్కెన్' ఇళ్లు**

హత్యలు, ఆత్మహత్యలు, అగ్నిప్రమాదాలు లేదా ఒంటరిగా మరణించిన వారి మృతదేహాలు చాలా రోజుల తర్వాత బయటపడిన ఇళ్లను జపాన్‌లో 'జికో బుక్కెన్'గా పిలుస్తారు. అక్కడి చట్టాల ప్రకారం అలాంటి ఇళ్ల చరిత్రను కొనుగోలుదారులు, అద్దెదారులకు తప్పనిసరిగా చెప్పాలి. దీంతో చాలా మంది ఆ ఇళ్లలో ఉండేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఫలితంగా వేల సంఖ్యలో ఇళ్లు ఖాళీగా మిగిలిపోతున్నాయి.

**దెయ్యాలు లేవని సర్టిఫికెట్**

ఈ ఉద్యోగం చేసే వారు రాత్రంతా ఆ ఇంట్లోనే ఉంటారు. కెమెరాలు, ఇతర పరికరాలతో ఇంటిని పర్యవేక్షిస్తారు. ఎలాంటి అసాధారణ ఘటనలు జరగకపోతే ఆ ఇంట్లో అతీంద్రియ కార్యకలాపాలు లేవని సర్టిఫికెట్ ఇస్తారు. కొన్ని సంస్థలు మరింత ముందుకెళ్లి.. నిజంగా అలాంటివి ఉన్నట్లు రుజువైతే పరిహారం కూడా చెల్లిస్తామని చెబుతున్నాయి.

**ఖాళీ ఇళ్లకు పరిష్కారం**

వృద్ధుల జనాభా పెరగడం, జననాల రేటు తగ్గడం, నగరాలకు వలసలు పెరగడం వల్ల జపాన్‌లో లక్షల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా 'జికో బుక్కెన్' ఇళ్లు ఏళ్ల తరబడి ఖాళీగానే ఉంటున్నాయి. అందుకే వాటిని సాధారణ ఇళ్లతో పోలిస్తే 20 నుంచి 50 శాతం తక్కువ ధరకు అమ్మడం లేదా అద్దెకు ఇస్తున్నారు. ఇళ్ల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ ధరకే ఇల్లు దొరుకుతుండటంతో యువత కూడా ఇప్పుడు అలాంటి ఇళ్లపై ఆసక్తి చూపుతున్నారని 'ది ఎకనమిస్ట్' పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ వింత ఉద్యోగం జపాన్‌లో వేగంగా ప్రాచుర్యం పొందుతోంది.

# ముందు ఎన్సీపీ విలీనం.. తర్వాత ఎన్డీయేలోకి.. మహారాష్ట్రలో బీజేపీ మాస్టర్ ప్లాన్!

ఎన్సీపీ విలీనంపై జోరుగా చర్చలు – ముందు విలీనం.. తర్వాత ఎన్డీయే ఫార్ములా

15 రోజుల్లో తుది ప్రకటనకు అవకాశం – విలీనం లేకపోతే ప్రత్యేకంగానే ఎన్డీయేలో చేరే ఛాన్స్ – అధ్యక్ష పదవిపై సునేత్రా పవార్ పట్టు

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్‌పీ) ఎన్డీయేలో చేరే అవకాశాలపై చర్చలు జరుగుతున్న వేళ.. ముందుగా ఎన్సీపీ రెండు వర్గాల విలీనం కావాలనే ఫార్ములాను బీజేపీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై రెండు వర్గాల మధ్య లోతైన చర్చలు జరుగుతున్నాయని.. 15 రోజుల్లో తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెప్పినట్లు 'న్యూస్18' పేర్కొంది.

2023 జులైలో ఎన్సీపీ చీలిపోయిన తర్వాత అజిత్ పవార్ వర్గం బీజేపీ–శివసేన ప్రభుత్వంలో చేరింది. ఈ ఏడాది బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించారు. అప్పటి నుంచి రెండు వర్గాల విలీనంపై మళ్లీ చర్చలు ఊపందుకున్నాయి. ఇటీవల ఎన్డీయే నేతలు, రెండు ఎన్సీపీ వర్గాల ప్రతినిధులు పలుమార్లు సమావేశమైనట్లు సమాచారం. ఒకవేళ విలీనం సాధ్యంకాకపోతే.. శరద్ పవార్ వర్గం ప్రత్యేక పార్టీగానే ఎన్డీయేలో చేరడం లేదా ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ వర్గానికి చెందిన ఎక్కువ మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు



నేరుగా ఎన్డీయేలో చేరాలని కోరుకుంటున్నట్లు సమాచారం. కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వాల్లో భాగమైతే పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారని తెలుస్తోంది. విలీనం జరిగితే పార్టీ అధ్యక్ష పదవిని సునేత్రా పవార్‌కు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం.

అలాగే మహారాష్ట్ర ఆర్థిక శాఖ తమ వర్గానికే ఇవ్వాలని ఆమె పట్టుబడుతున్నారని, శరద్ పవార్ వర్గం కూడా అదే శాఖపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంట్‌లో మళ్లీ ప్రవేశపెట్టాలని ఎన్డీయే భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో లోక్‌సభలో ఎనిమిది మంది ఎంపీలు ఉన్న శరద్ పవార్ వర్గం మద్దతు కీలకంగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఆశ్రమంలో గంజాయి సాగు.. ములుగు జిల్లాలో సాధువు అరెస్ట్

ములుగు జిల్లా ఆశ్రమంలో గంజాయి సాగు గుట్టురట్టు

ఆధ్యాత్మిక కార్యక్రమాల ముసుగులో అక్రమ పెంపకం

కాశీకి చెందిన సాధువు శ్రీరామ్ గిరిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఆశ్రమం నుంచి 36 గంజాయి మొక్కల స్వాధీనం

ఆధ్యాత్మిక కేంద్రం ముసుగులో గంజాయి సాగు చేస్తున్న ఒక సాధువును తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఒక ఆశ్రమంలో ఈ ఘటన వెలుగుచూసింది. కాశీకి చెందిన శ్రీరామ్ గిరి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు గోవిందరావుపేటలోని ఆశ్రమంపై మెరుపు దాడి చేశారు. ఆశ్రమ ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా సాగు చేస్తున్న 36 గంజాయి మొక్కలు బయటపడ్డాయి. వాటిని వేర్లు సహా స్వాధీనం చేసుకున్న పోలీసులు, అక్కడే లభించిన కొంత ఎండిన గంజాయిని కూడా సీజ్ చేశారు. నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు.

నిందితుడైన శ్రీరామ్ గిరి తన సోదరితో కలిసి ఈ ఆశ్రమంలో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పేరుతో స్థానికులను నమ్మిస్తూ, చాటుగా గంజాయి సాగు చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు వివరించారు. పవిత్రమైన ఆశ్రమంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# సినిమా న్యూస్



తన తాజా పోర్ట్రెయిట్ చిత్రంలో రితికా నాయక్ మంత్రముగ్ధులను చేస్తోంది. ఉల్లాసభరితమైన ఆకర్షణ మరియు సినిమాటిక్ గాంభీర్యం మధ్య చక్కని సమతుల్యతను పాటిస్తూ, ఆమె అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంటోంది.

## డిజిటల్ యుగంలో పురాతన గాథలు!



సుమారు మూడు వేల సంవత్సరాల క్రితం హోమర్ రాసిన -ఒడిస్సీ- మహాకావ్యం నేటికీ ప్రపంచ సాహిత్యంలో గొప్ప నిధిగా నిలుస్తోంది. కాలం గడుస్తున్న కొద్దీ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నా? గ్రీకు వీరుడైన ఒడిస్సియస్ సాహసయాత్ర, అతను ఇంటికి తిరిగి రావడానికి పడే తపన నేటికీ పాఠకులను ఆకట్టుకుంటూనే ఉంది. అయితే ఆధునిక సాంకేతికత పుణ్యమా ? ఈ క్లాసిక్ సాహిత్యం ఇప్పుడు పుస్తకాల కంటే వికీపీడియా వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఎక్కువ మందికి చేరువవుతోంది. స్టార్ కిడ్స్ చుట్టూ కొత్త కల్చర్ తాజా గణాంకాల ప్రకారం వికీపీడియాలో -ఒడిస్సీ-కి సంబంధించిన పేజీలను వీక్షించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇదొక ఆసక్తికరమైన పరిణామం. ఒకప్పుడు గ్రంథాలయాలకు వెళ్లి లోతుగా అధ్యయనం చేసిన వారు ఇప్పుడు క్షణాల్లో సమాచారం కోసం ఇంటర్నెట్‌పై ఆధారపడుతున్నారు. భారీ పుస్తకాలను చదివే సమయం లేని నేటి తరం ఆ కావ్యంలోని ముఖ్య ఘట్టాలను, పాత్రల నేపథ్యాన్ని వికీపీడియా ద్వారా తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మార్పుకు ప్రధాన కారణం సమాచార లభ్యత. పురాతన కావ్యాలను చదవడం క్లిష్టంగా అనిపించినప్పుడు వాటిని సరళమైన భాషలో విశ్లేషించే డిజిటల్ వేదికలు పాఠకులకు వరంలా మారుతున్నాయి. సాహిత్యం అనేది నిర్దిష్ట వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి రావడానికి ఇంటర్నెట్ ఒక మాధ్యమంగా మారింది. వికీపీడియా వంటి వేదికలు పురాతన గాథలను కొత్త తరానికి కొత్త రూపంలో పరిచయం చేస్తున్నాయి. అయితే క్లుప్త సమాచారం వల్ల అసలైన కావ్యంలోని లోతు, అందులోని కావ్యత లోపించే అవకాశం ఉందని సాహితీవేత్తలు హెచ్చరిస్తున్నారు. కేవలం సారాంశాన్ని చదవడం ద్వారా ఆ కథలోని భావోద్వేగాలను, కవి ప్రతిభను పూర్తిగా ఆస్వాదించడం సాధ్యం కాకపోవచ్చు. అయినా? కనీసం సాహిత్యం పట్ల నేటి యువతకు అవగాహన పెరుగుతోందన్నది వాస్తవం. డిజిటల్ పఠనం అనేది అసలైన పుస్తక పఠనానికి ప్రారంభ మెట్టుగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేయొచ్చు. ఏదేమైనా? మూడు వేల ఏళ్ల నాటి రచన ఇప్పటికీ ప్రజాదరణ కలిగి ఉండటం ఆ కావ్యంలోని సార్వజనీనతను తెలియజేస్తుంది. మనుషుల ప్రయాణం, కష్టాలు, ఆశలు , గమ్యం అనేవి తరాలు మారినా సమానంగానే ఉంటాయి. అందుకే -ఒడిస్సీ- వంటి కావ్యాలు కాల పరీక్షను తట్టుకుని నిలబడ్డాయి. ఇప్పుడు వికీపీడియా ద్వారా ఈ కావ్యాలు మళ్లీ వార్తల్లో నిలవడం సాహిత్యం కాలాతీతమైనదని మరోసారి నిరూపితమైంది. సాంకేతికత వినోదాన్ని మాత్రమే కాకుండా ప్రాచీన విజ్ఞానాన్ని కూడా దగ్గర చేస్తోంది. డిజిటల్ వేదికలపై ఇలాంటి కావ్యాలను శోధించడం ద్వారా పాఠకులు భవిష్యత్తులో వాటి పూర్తి వెర్షన్లను చదివే అవకాశం కూడా ఉంది. చరిత్ర, సాహిత్యం మరుగున పడకుండా ఇలాంటి ఆధునిక మార్గాల ద్వారా సజీవంగా ఉండటం గమనించాల్సిన అంశం.

## తెలుగు చిత్ర పరిశ్రమకు జానీ మాస్టర్ బహిరంగ లేఖ



డ్యాన్సర్స్ యూనియన్‌లో అవినీతిపై జానీ మాస్టర్ బహిరంగ లేఖ

దోషులను కాపాడేందుకు కొందరు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణ

నిర్మాతలను ఉద్దేశించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జానీ మాస్టర్

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ యూనియన్‌లో చోటుచేసుకుంటున్న అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. యూనియన్‌లో జరిగిన అవినీతిపై చర్యలు చేపడుతుంటే, దోషులను కాపాడేందుకు తమపై ఒత్తిడి వస్తోందని ఆరోపిస్తూ ఆయన సినీ నిర్మాతలను ఉద్దేశించి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు.

జూలై 17వ తేదీతో ఉన్న ఈ లేఖను జానీ మాస్టర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. "ఒక నిర్మాత సినిమా నిర్మిస్తే దానిపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తాయి. మా డ్యాన్సర్స్ యూనియన్‌లోని అవినీతిపై చర్యలు తీసుకుంటుంటే, మద్దతు తెలపాల్సింది పోయి దోషులను కాపాడేందుకు ఒత్తిడి తెస్తున్నారు. నేను ఎప్పుడూ న్యాయం వైపే నిలబడతాను" అని ఆ లేఖలో ఆయన స్పష్టం చేశారు.

ఒక సినీ కార్మికుడిగా తన ఎదుగుదలకు నిర్మాతలే మూలకారణమని ఆయన పేర్కొన్నారు. తాము ప్రతి నిర్మాతను దైవసమానులుగా భావిస్తామని, చిన్న, పెద్ద అనే వ్యత్యాసం లేకుండా ప్రతి నిర్మాత క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాత తాను బ్రతకడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పిస్తారని ఆయన వ్యాఖ్యానించారు.

అయితే డ్యాన్సర్లకు నిర్మాతల నుంచి అందే నగదును కొంతమంది ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్‌లు దోచుకుంటున్నారని, అలాంటి వారిపై చర్యలు చేపడుతుంటే ఫెడరేషన్ అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. తప్పు చేసిన వారిని కాపాడుతూ, వారిపై చర్యలు తీసుకోకుండా ఫెడరేషన్ పెద్దలు సహకరిస్తున్నారని జానీ మాస్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.

నిర్మాతలు కష్టపడి డబ్బు ఇస్తుంటే, మధ్యలో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

గత కొంతకాలంగా డ్యాన్సర్స్ యూనియన్‌లో నిధుల వినియోగానికి సంబంధించి జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వచ్చాయి. అయితే, మెగాస్టార్ చిరంజీవి జోక్యంతో సమస్య సద్దుమణిగిందని, తామంతా కలిసే ఉన్నామని జానీ మాస్టర్ ఇటీవల వివరణ ఇచ్చారు. అయినప్పటికీ, ఫెడరేషన్ అతడిపై దేశవ్యాప్త బహిష్కరణ విధించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన రాసిన తాజా లేఖ యూనియన్‌లోని అంతర్గత వివాదాలను మరోసారి తెరపైకి తెచ్చింది.

## హిట్ కోసం రెండేళ్లు వెయిటింగ్.. ఇప్పుడు క్యూ కడుతున్నారా?



సినీ ఇండస్ట్రీలో టాలెంట్ ఒక్కటే సరిపోదు. దానికి తోడు సరైన విజయం అవసరమే. కొంతమందికి తొలి సినిమాతోనే స్టార్ డమ్ వస్తే, మరికొందరు హిట్ కోసం చాలా కాలం ఎదురుచూడాల్సి వస్తుంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే జర్నీ దాదాపు అలాంటిదే. వరుస అవకాశాలు వచ్చినా, సరైన కమర్షియల్ సక్సెస్ మాత్రం దూరంగానే నిలిచింది. అయితే తాజాగా వచ్చిన లెనిన్ ఆమెకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రిలీఫ్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన భాగ్యశ్రీ, తొలి చిత్రంతోనే తన అందం, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకుంది. సినిమా ఆశించిన రిజల్ట్ అందుకోకపోయినా, ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. దీంతో టాలీవుడ్ లో వరుస అవకాశాలు దక్కాయి. ఆ తర్వాత కింగ్డ మ్, కాంతా, ఆంధ్ర కింగ్ తాలూకా వంటి ప్రాజెక్టుల్లో నటించినా, ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయాయి. ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్ సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో హీరోయిన్ల కెరీర్ పై ఎఫెక్ట్ పడుతుంది. కానీ భాగ్యశ్రీ విషయంలో పరిస్థితి భిన్నంగా కనిపించింది. వరుస రిజల్ట్స్ అనుకూలంగా రాకపోయినా, దర్శక నిర్మాతలు ఆమెకు అవకాశాలు ఇస్తూనే వచ్చారు. దీనికి ప్రధాన కారణం ఆమెపై ఉన్న నమ్మకమేనని టాక్ వినిపిస్తోంది. తెరపై ఆమె కనిపించే తీరు, పాత్రలకు సరిపోయే లుక్, నటనలో చూపిస్తున్న డెవలప్మెంట్ వంటి అంశాలు ఆమెకు ప్లస్ అయ్యాయని అంటున్నారు. అందుకే సినిమాల రిజల్ట్స్ తో సంబంధం లేకుండా కొత్త ప్రాజెక్టుల్లో ఆమె పేరు వినిపిస్తూనే వచ్చింది. ఇలాంటి సమయంలో విడుదలైన లెనిన్ సినిమా భాగ్యశ్రీ కెరీర్ లో కీలక మలుపుగా మారింది. ఆ చిత్రంలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్ర గురించి పాజిటివ్ చర్చ సాగుతోంది. దీంతో కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటిగా కూడా తన స్టామినా నిరూపించుకుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆమె చేతిలో పలు చిత్రాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా యంగ్ హీరోలు, మీడియం రేంజ్ చిత్రాల దర్శక నిర్మాతలు భాగ్యశ్రీని తమ ప్రాజెక్టులకు పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. రెండేళ్లుగా సరైన హిట్ కోసం ఎదురుచూసిన హీరోయిన్ కు వరుస ఛాన్సులు వస్తున్నాయట. మరోవైపు శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న సేయోన్ చిత్రంతో భాగ్యశ్రీ కోలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. తెలుగు సినిమాలే తన ఫస్ట్ ప్రిఫరెన్స్ అయినప్పటికీ, ఇతర భాషల్లోనూ అవకాశాలు రావడం ఆమె కెరీర్ కు మరింత బలం చేకూర్చే అవకాశం ఉందని చెప్పాలి. ఏదేమైనా హిట్ కోసం రెండేళ్లుగా ఎదురుచూసిన భాగ్యశ్రీకి లెనిన్ విజయం కొత్త జోష్ ఇచ్చినట్లు కనిపిస్తోంది. వరుస ఫ్లాపుల మధ్య అవకాశాలు కోల్పోకుండా ముందుకు సాగిన ఆమెకు, లెనిన్ మూవీ కెరీర్ లో టర్నింగ్ పాయింట్ గా మారుతుందా లేదా అన్నది రాబోయే చిత్రాల రిజల్ట్స్ పై ఆధారపడి ఉంటుంది. అయితే ప్రస్తుతం మాత్రం టాలీవుడ్ లో ఆమె పేరు మళ్లీ గట్టిగానే వినిపిస్తోంది.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662